# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – II
## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER
## PAPER - II (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40

సూచన: ప్రశ్నపత్రం **(A & B)** చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

సమయం: 2 గంటలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 30

### సెక్షన్ – I

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** అతిస్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. $4 \times 1 = 4$

**1.** బ్రిటన్ రాజు, భారత అధ్యక్షుడు స్థానాల్లో తేడా ఏమిటి?

**2.** ముసాయిదా రాజ్యాంగంలో ఎన్ని అధికరణలు, ఎన్ని షెడ్యూళ్లు ఉన్నాయి?

**3.** 1947, ఆగస్టు 15 నాటికి, విలీనం ఒప్పందంపై సంతకాలు చేయని సంస్థానాలేవి?

**4.** గాంధీజీలోని ఏ సుగుణాలు భారతదేశ స్వాతంత్ర్యానికి దోహదపడ్డాయి?

### సెక్షన్ – II

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. $5 \times 2 = 10$

**5.** భారత సమాఖ్య వ్యవస్థ లక్షణాలు ఏవి?

**6.** వివిధ దేశాల జాతీయ ఉద్యమంలో పాఠశాల విద్యాపాత్రను ప్రశంసించండి.

కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నకు సమాధానం రాయండి.

| భారత జాతీయోద్యమంలో కొన్ని సంఘటనలు | |
|---|---|
| భారత ప్రభుత్వ చట్టం | 1935 |
| అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు | 1937 |
| కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజీనామా | 1939 |
| ముస్లింలీగ్ ఏర్పాటు | 1906 |
| క్విట్ ఇండియా ఉద్యమం | 1942 |
| రాయల్ నౌకాదళ సైనికుల నిరాహారదీక్ష | 1947 |
| భారత దేశ స్వాతంత్ర్యం | 1947 |

**7.** a) 1939లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎందుకు రాజీనామా చేశాయి?

b) 1947లో భారతదేశంతోపాటు, ఏ దేశానికి స్వాతంత్ర్యం లభించింది? దానికి కారణమైన పార్టీ ఏది?

కింది గ్రాఫ్‌ను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

**ఆయుధ పోటీ**




**8.** a) ఈ గ్రాఫ్ ఏ దేశాలకు సంబంధించిన సైనిక ఖర్చును తెలియజేస్తుంది?

b) దేశాల మధ్య ఆయుధ పోటీ పెరిగితే జరిగే అనర్థాల గురించి రాయండి.

కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.




**9.** a) రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ ఏ కారణంతో లొంగిపోవాల్సి వచ్చింది?

b) జపాన్‌కు వాయవ్యంలో ఉన్న రెండు దేశాలు, దక్షిణాన ఉన్న రెండు దేశాల పేర్లను రాయండి.

## సెక్షన్ – III

సూచనలు: i) కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

ii) దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

iii) ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది.

iv) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. **4 × 4 = 16**

**10.** రెండో ప్రపంచ యుద్ధానికి దోహదపడిన ప్రత్యేక అంశాలను వివరించండి.

**(లేదా)**

ప్ర: భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను తెలపండి.

**11.** కింది సమాచారం చదివి, సమాధానం రాయండి.

"కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, జాతీయ, ప్రాంతీయ పార్టీలు కలిసి ఒప్పందాలకు రావాల్సి వచ్చింది. దీనివల్ల రాజకీయ దృష్టికోణాల పట్ల కేంద్ర ప్రభుత్వాలు సున్నితంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడింది."

సంకీర్ణ ప్రభుత్వాలు రాజకీయ అనిశ్చితికి దోహదపడుతున్నాయి. వ్యాఖ్యానించండి.

**(లేదా)**

కింది పేరా చదివి, కాంగ్రెస్ నాయకత్వంపై వ్యాఖ్యానించండి.

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులను కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం తరుచూ మారుస్తుండటం, పైనుంచి నాయకులను రుద్దడం ఇక్కడి ప్రజలకు నచ్చలేదు. జాతీయ కాంగ్రెస్ నాయకత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ నాయకత్వానికి తగినంత గౌరవం లభించడం లేదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి అవమానం జరిగిందని భావించసాగారు. జనాదరణ ఉన్న సినీ నటుడైన ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) ఈ అంశాన్ని చేపట్టారు. 1982లో తన 60వ పుట్టినరోజునాడు తెలుగుదేశం పార్టీ (తెదేపా)ని స్థాపించారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెదేపా కృషి చేస్తుందని అతడు చెప్పారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ కిందిస్థాయి కార్యాలయంగా పరిగణించడానికి వీల్లేదని ఎన్టీఆర్ వాదించారు.

**12.** స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్‌వారిని పారదోలడమే రాజకీయ పార్టీల పనిగా ఉండేది. ప్రస్తుతం మనదేశంలోని వివిధ రాజకీయ పార్టీలు ఏ పనులు చేస్తున్నాయో తెలపండి.

**(లేదా)**

ప్ర: పర్యావరణం అనేక విధాలుగా కలుషితమవుతుంది. దాన్ని ఎలా సంరక్షించాలో వివరించండి.

**13.** కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

a) 1. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ఉత్తరాన ఉన్న దేశం.

2. కాశ్మీర్ సమస్యపై తరచూ మనతో కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న దేశం.

3. ప్యారిస్ రాజధానిగా ఉన్న దేశం.

4. రెండో ప్రపంచ యుద్ధంలో అణుబాంబును వేసిన ఒక ప్రాంతం.

జ:




a) 1. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ఉత్తరాన ఉన్న దేశం – కెనడా

2. కాశ్మీర్ సమస్యపై తరచూ మనతో కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న దేశం – పాకిస్థాన్

3. ప్యారిస్ రాజధానిగా ఉన్న దేశం – ఫ్రాన్స్

4. రెండో ప్రపంచ యుద్ధంలో అణుబాంబును వేసిన ఒక ప్రాంతం – నాగసాకి

www.eenadupratibha.net

(లేదా)

కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

b) 1. కాంగో

2. క్యూబా

3. హంగరీ

4. బెల్జియం

జ:




www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.**

$20 \times \frac{1}{2} = 10$

**14.** 'తీవ్ర సంచలనాల యుగం' అని పేర్కొన్నది ఎవరు? ( )

A) జె.ఎం. కీన్స్ B) ఎరిక్ హాబ్స్‌బామ్

C) ఎం.ఎ. జిన్నా D) హోచిమన్

**15.** కిందివాటిలో ఏ రెండు సంఘటనలు 1918లో జరిగాయి? ( )

1) రెండో ప్రపంచ యుద్ధ ప్రారంభం 2) బ్రిటన్‌లో మహిళలకు ఓటు హక్కు

3) ఐక్యరాజ్యసమితి ఆవిర్భావం 4) మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు

A) 1, 2 B) 2, 3 C) 1, 4 D) 2, 4

**16.** రష్యాలో బోల్షివిక్ ప్రభుత్వ ఏ చర్యను మీరు ప్రశంసిస్తారు? ( )

A) పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహించడం B) కార్మిక సంఘాల రద్దు

C) బ్యాంకుల జాతీయీకరణ-భూ పంపిణీ D) అన్నీ

**17.** 'యానిమల్ ఫాం' అనే ప్రఖ్యాత వ్యంగ్య నవలా రచయిత ( )

A) జార్జ్ ఆర్వెల్ B) లెనిన్ C) ఎరిక్ హాబ్స్‌బామ్ D) వీరెవరూ కాదు

**18.** అమెరికా అంత బలమైన దేశాన్ని వియత్నాం లాంటి చిన్నదేశం ఎదిరించడానికి ప్రధాన కారణం ( )

A) వియత్నాం రైతాంగ పోరాట పటిమ

B) వియత్నాం ప్రజల్లోని జాతీయ భావం, దేశభక్తి

C) వియత్నాంకు ఉన్న శక్తిని అంచనా వేయడంలో అమెరికా పొరబడటం

D) వియత్నాంతో యుద్ధానికి వ్యతిరేకంగా అమెరికాలో చెలరేగిన నిరసనలు

**19.** నంది అజికివె స్థాపించిన సంస్థ ( )

A) వియత్నాం యువ ఉద్యమం B) నంది అజికివె ఉద్యమం

C) అజికివె యువ ఉద్యమం D) నైజీరియా యువ ఉద్యమం

**కింది పట్టికను చదివి 20, 21, 22, 23 ప్రశ్నల జవాబులు బ్రాకెట్‌లో ఉంచండి.**

| **కాలపట్టిక** | |
|---|---|
| భారత జాతీయ కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది | 1952, 1957, 1962 |
| పొట్టి శ్రీరాములు మరణం | 1952 |
| రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘ స్థాపన | 1953 |
| రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించడం | 1956 |
| నెహ్రూ మరణం | 1964 |

**20.** 1952, 1957, 1962లో భారత జాతీయ కాంగ్రెస్ పరిస్థితి ఇలా... ( )

A) మొదటి మూడు సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం

B) కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

C) కాంగ్రెస్‌లో ఎల్లప్పుడూ అంతర్గతంగా చిన్నచిన్న బృందాలు ఉండేవి

D) పైవన్నీ

**21.** పొట్టి శ్రీరాములు దేని కోసం నిరాహార దీక్ష చేశారు? ( )

A) భారతదేశ స్వాతంత్ర్యం B) ఆంధ్రుల ఉద్యోగాలు

C) ప్రత్యేక తెలుగు రాష్ట్రం D) అన్నీ

**22.** జవహర్ లాల్ నెహ్రూ మరణం తర్వాత భారత ప్రధానిగా పని చేసినవారు- ( )

A) లాల్ బహదూర్ శాస్త్రి B) ఇందిరా గాంధీ

C) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ D) వీరెవరూ కాదు

**23.** రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఏర్పడిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ( )

A) 14, 6 B) 29, 7 C) 25, 5 D) 20, 4

**24.** 'సారే జహాఁసే అచ్ఛా హిందూస్థాన్ హమారా' అనే కవిత రాసిన ఉర్దూ కవి ( )

A) చౌదరీ రెహ్మత్ అలీ B) మహ్మద్ ఇక్బాల్

C) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ D) మహ్మద్ అలీ జిన్నా

**25.** బ్రిటిష్ ప్రభుత్వం ముస్లిం లీగ్‌కు ప్రాముఖ్యం ఇచ్చి దేనికి ప్రాధాన్యాన్ని తగ్గిస్తూ వచ్చింది? ( )

A) కాంగ్రెస్ B) పూర్ణ స్వరాజ్ డిమాండ్

C) వామపక్షాలు D) ప్రత్యేక హక్కులు

**26.** రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటన్ ప్రధాని- ( )

A) ఎలిజబెత్ B) కామెరూన్ C) విన్‌స్టన్ చర్చిల్ D) ఎవరూ కాదు

**27.** భారత రాజ్యాంగం ఏ పౌర సత్వాన్ని కల్పించింది? ( )

A) ద్వంద్వ B) తృతీయ C) ఏక D) ఏదీకాదు

**28.** రాజ్యాంగంలోని అధికరణాల సవరణను వీరు మాత్రమే చేయాలి ( )

A) అసెంబ్లీ B) ప్రధానమంత్రి C) సుప్రీంకోర్టు D) పార్లమెంటు

**29.** రాజ్యాంగ సభ సభ్యులను ఎవరు ఎన్నుకుంటారు? ( )

A) బ్రిటిష్ ప్రతినిధులు B) పార్లమెంటు సభ్యులు

C) రాష్ట్ర శాసనసభ్యులు D) ఎవరూ కాదు

**30.** అసోంలో నివసిస్తున్న ఆదిమవాసీలు ..... ( )

A) బోడోలు B) ఖాసీలు C) మిజోలు, కర్బీలు D) అందరూ

**31.** సిక్కుల పవిత్ర స్థలం ( )

A) గోల్డెన్ టెంపుల్ B) అజ్మీర్ C) ఉదయపూర్ D) లోటస్ టెంపుల్

**32.** 1992లో ఏర్పడిన పి.వి. నరసింహారావు ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని నివారించడానికి చేపట్టిన అంశం- ( )

A) తీవ్రవాదం B) సరళీకృత ఆర్థిక విధానం

C) గరీబీ హఠావో D) టెలికాం విధానం

**33.** కిందివాటిలో ఓటు హక్కు వినియోగానికి సంబంధించిన నినాదం కానిది– ( )

A) ఓటరు చేతికి బ్రహ్మాస్త్రం – ఓటు హక్కు

B) అవినీతిపరులకు ఓటు – దేశానికి చేటు

C) ఓటుకు నోటు తీసుకో – జల్సా చేసుకో

D) ప్రలోభాలకు లోను కావొద్దు – స్వేచ్ఛగా ఓటేస్తేనే ముద్దు

## పార్టు – B

### జవాబులు

14-B; 15-D; 16-C; 17-A; 18-B; 19-D; 20-D; 21-C; 22-A; 23-A; 24-B; 25-A; 26-C; 27-C; 28-D; 29-C; 30-D; 31-A; 32-B; 33-C.

**రచయిత: బొమ్మిడి నారాయణరావు**

www.eenadupratibha.net